# శ్రీపురం చెరువులో పశుగ్రాసం సాగుకు శ్రీకారం

అనంతపురం, సెప్టెంబర్ 03 :( అనంత సూర్య): గుత్తి మండలం శ్రీపురం ( కొజ్జేపల్లి) గ్రామ చెరువులో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సూపర్ ఎల్.నినో పరిస్థితుల్లో చెరువు గర్భంలో పశుగ్రాసం సాగు ప్రక్రియను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా పశుసంవర్ధక అధికారి ప్రేమ్ చంద్, తదితరులు పాల్గొన్నారు. కొద్దిగా కురిసిన వర్షాలకు చెరువు గర్భంలో ఉన్న తేమను ఉపయోగించుకొని పశుగ్రాసం అద్భుతంగా పండుతుందనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రీపురం చెరువు గర్భంలో 25 ఎకరాల్లో పశుగ్రాసం సాగు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ సూపర్ ఎల్.నినో పరిస్థితుల్లో చెరువు గర్భంలో పశు గ్రాసం సాగు ఎంతో ముఖ్యమైనదన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 297 ఎకరాల్లో పశుగ్రాస సాగుకు



అనుమతి ఇవ్వగా, ఇప్పటివరకు 249 ఎకరాల్లో విత్తనాలు చల్లడం పూర్తయిందని, మిగిలిన విస్తీర్ణంలో కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. పశుగ్రాసం సాగు వల్ల పశువులకు ఆహారం అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (రావీణా) పద్ధతిలో ఘనజీవామృతం, బీజామృతం ద్వారా విత్తనాలను శుద్ధి చేసి నాటుకున్నట్లయితే, చిన్న చినుకులకు కూడా మొలక వస్తుందని, తదనంతరం భూమి గర్భంలో ఉండే తేమను ఉపయోగించుకొని ఈ కార్యక్రమం విజయవంతం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక అధికారి ప్రేమ్ చంద్ మాట్లాడుతూ పశుగ్రాసం విత్తుకోవడానికి మరియు దున్నుకోవడానికి ఆర్డీటీ సంస్థ వారు ఎకరానికి 3,000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. పశుసంవర్ధక శాఖ తరఫున ప్రతి ఎకరానికి 1,840 రూపాయల విలువ చేసే 20 కేజీల ఉచిత విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఇక్కడి చెరువులో 25 ఎకరాల్లో పండే పశుగ్రాసం ద్వారా రాబోయే 6 నెలల పాటు సుమారు 200 పశువులకు సరిపడా గ్రాసాన్ని అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ డిడి రమేష్ రెడ్డి, తహసీల్దార్ పుణ్యవతి, పశుసంవర్ధక శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో నెరవేరబోతున్న నారాయణపురం నూతన ఆసుపత్రి

**- రూ.42 లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన**
**- భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ అంబికా**
**- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపిన నారాయణపురం వాసులు**
**- రెండేళ్ల పాలన గురించి 80 వేల ఇళ్లకు వెళ్లి వివరించామన్న ఎమ్మెల్యే**
**- ఎల్. నినో నేపథ్యంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్న ఎంపీ అంబికా**



అనంతపురం, సెప్టెంబర్ 3 అనంత సూర్య : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో నారాయణపురంలో నూతన ఆసుపత్రి నిర్మాణం కాబోతోంది. ప్రధాన్ మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద రూ.42 లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి ఆయన భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు. ముందుగా నారాయణపురం వాసులు, టిడిపి నాయకులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఘన స్వాగతం పలికారు. భూమి పూజ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. నారాయణపురం ప్రాంతంలో నారాయణపురం ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకొని ఇక్కడ సిబ్బంది, వైద్యులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. ఏ అవసరం వచ్చినా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఈ సమస్యకు తాము పరిష్కారం చూపించామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితో ఈ ఆసుపత్రిని నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తవుతుందన్నారు. రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. అందుకే ఇంటింటికి కూటమి ప్రభుత్వం పేరుతో ప్రజల్లోకి వెళ్లి తాము చేసిన వాటిని వివరించామన్నారు. ఇప్పటికే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 80 వేల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను వివరించామన్నారు. అనంతపురం జిల్లా వంటి వెనుకబడిన ప్రాంతానికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయన్నారు.



అదేవిధంగా అదే స్థాయిలో ఉద్యోగాలు కల్పన కూడా జరుగుతోందన్నారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేశామన్నారు. దీనిపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 1296 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. 250కోట్ల రూపాయలతో రోడ్ల, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కూడా కల్పించామన్నారు. త్వరలోనే 160 కోట్లతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తామని చెప్పారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టితో అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఎల్.నినో ప్రభావంతో మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రంలోనూ, ఇతర దేశాల్లో కూడా తీవ్రమైన నీటి సమస్య వచ్చిందన్నారు. మరో ఏడాది పాటు ఈ సమస్య ఉంటుందని అంచనా వేసి ముందే స్పష్టమైన ప్రణాళికతో నీటిని సద్వినియోగం చేసుకునే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ ఏడాది వర్షాలు లేని కారణంగా ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా తాగునీటిని ముందే తగినంతగా నిల్వ చేసుకుంటున్నట్లు చెప్పారు. రైతులెవరు వరి, మిర్చి లాంటి పంటలు వేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా ప్రభుత్వానికి సహకరించాలన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. నారాయణపురంలో ఆసుపత్రి తీసుకొచ్చి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేలా చేశారని ఎంపీ అంబికా అన్నారు. కార్యక్రమంలో డిష్ నాగరాజు, రఘునాథ్, జయప్రకాష్, కదిరప్ప, వెంకటలక్ష్మి, అశ్విని, అక్షిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య ఏటీపీ 1 బ్రాంచులో కృష్ణాష్టమి వేడుకలు



అనంతపురం, సెప్టెంబర్ 3 అనంత సూర్య : నగరంలోని కోర్టు రోడ్డులోని శ్రీచైతన్య ఏటీపీ 1 బ్రాంచులో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం సుబ్బారెడ్డి హాజరై మాట్లాడారు. కృష్ణాష్టమి యొక్క ముఖ్య విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి మానవాళికి ధర్మ మార్గాన్ని బోధించిన జగద్గురువు, శ్రీమహావిష్ణువు అష్టమ అవతారమైన శ్రీకృష్ణ భగవానుని జన్మదిన వేడుకల శ్రీకృష్ణ జన్మాష్టమి (గోకులాష్టమి) పర్వదినాన్ని జరుపుకుంటారని శ్రావణ/భాద్రపద మాసంలో రోహిణీ నక్షత్ర యుక్త అష్టమి తిథి నాడు, అర్ధరాత్రి సమయంలో మధురలో దేవకీ వసుదేవులకు శ్రీకృష్ణుడు జన్మించాడని మన పురాణాలు తెపుతున్నాయి. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ ధ్యేయంగా సాగిన కృష్ణుని జీవితం, భగవద్గీత ద్వారా ఆయన అందించిన గీతోపదేశం నాటికీ, నేటికీ, ఎప్పటికీ మానవాళికి ఆచరణీయమైన దిశానిర్దేశం చేశారు. ఈ పవిత్ర దినాన్ని విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకృష్ణునికి ఇష్టమైన అటుకులు, వెన్న, పాలు, పెరుగు నైవేద్యంగా సమర్పించారు. అలాగే చిన్నారుల వేషధారణలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలతో వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కృష్ణ తత్వాన్ని ఆకళింపు చేసుకుంటూ, సమాజంలో శాంతి, ప్రేమ, ధర్మం పరివ్యాప్తం కావాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరూ ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏటీపీ 1 ప్రిన్సిపాల్ పురుషోత్తం, ఏఓ గోపాల్, అకాడమీ ప్రోగ్రాం ప్రైమరీ ఇంచార్జ్ పూజ, ప్రైమరీ ఇన్చార్జ్ అశ్విని, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ శారద, పద్మావతి, హై స్కూల్ అకాడమీ డీన్లు చిరంజీవి, సుప్రజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లిం పెద్దలు, ముతవల్లీలను కలిసిన కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, సెప్టెంబర్ 3 అనంత సూర్య : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముస్లిం పెద్దలు, ముతవల్లీలను ప్రత్యేకంగా కలిశారు. ఈనెల 6న "మసీద్ ఏ షఫీ" శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటిని ముస్లిం మతపెద్దలు ఆహ్వానించగా..



ఆయన ముందస్తుగానే వారిని కలిశారు. ఎమ్మెల్యేతో పాటు పట్టణాధ్యక్షుడు సుధాకర్ యాదవ్‌తో కలిసి జామియా మసీదు ముతవల్లి, రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షుడు కే.ఎం.షకిల్ షఫీ నివాసానికి వెళ్లారు. "మసీద్ ఏ షఫీ" కార్యక్రమానికి సంబంధించి చర్చించారు. అనివార్య కారణాల వల్ల తాను 6వ తేది జరగనున్న కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆయన మసీదు నిర్మాణం చేపట్టే స్థలాన్ని పరిశీలించారు. ఆ తర్వాత మత పెద్దలకు, ముస్లిం సోదరులందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తర్వాత వారితో కలిసి అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ మసీదు నిర్మాణానికి తనవంతుగా సాయం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే ముస్లింలకు అన్నింటా తగిన ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. మసీదులు ఇతర వాటికి అవసరమైన సహాయ సహకారాలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు.

# అలరించిన చిన్నారుల నృత్యాలు



అనంతపురం, సెప్టెంబర్ 3 అనంత సూర్య : నగరంలోని శ్రీచైతన్య 8వ బ్రాంచులో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి హాజరై మాట్లాడారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ ధ్యేయంగా సాగిన కృష్ణుని జీవితం, భగవద్గీత ద్వారా ఆయన అందించిన గీతోపదేశం నాటికీ, నేటికీ, ఎప్పటికీ మానవాళికి ఆచరణీయమైన దిశానిర్దేశం చేశారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నేత్రావతి, కోఆర్డినేటర్ నాగభూషణం, డీన్ మహేష్, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ సభిత, ఇన్‌ఛార్జులు దేవకృప, అర్షియా, శ్రీజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర సమాజ అభివృద్ధికి కృషి




రాజమండ్రి, సెప్టెంబర్ 3 అనంత సూర్య : ఆరోగ్యకర సమాజ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషకృషి సాగిస్తున్నాయని ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు (ఏపీఎంఏపీ) ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ అన్నారు. వనాల్లోని అమూల్యమైన ఔషధ మొక్కల సంపదను కాపాడేందుకు అధికారులు, రైతులు సమిష్టికృషి సాగించాలని పిలుపునిచ్చారు. రాజమండ్రిలోని ఏపీ ఫారెస్ట్ అకాడమీలో గురువారం ఆయన అతిథి ఉపన్యాసమిచ్చారు. అకాడమీ డైరెక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో 15, 16వ బ్యాచ్ ఫారెస్ట్ బీట్ అధికారులకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా సీఈవో ఆవుల చంద్రశేఖర్ మాట్లాడుతూ, అడవుల్లోని జీవవైవిధ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. వనాల్లో పెరిగే గడ్డి, ఆకులు, మొక్కలు, తీగలు, కందమూలాలు, పొదలు శాఖాహార జంతువులకు ఎంతో అవసరమన్నారు. ఆ జంతువుల రోగనిరోధక శక్తి కోసం, ఎలాంటి రసాయన మందులు లేని సహజమైన ఆహారమే వైద్యునిగా పనిచేస్తాయన్నారు. వాటి ఆవాసాలను అభివృద్ధి చేయాలని, ఔషధ గుణాలున్న గడ్డిని, మొక్కలను అగ్ని ప్రమాదాల నుండి కాపాడాలని సూచించారు. ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు పనితీరును సీఈవో ఆవుల చంద్రశేఖర్ సమగ్రంగా వివరించారు. అడవుల మీద ఒత్తిడిని తగ్గించడానికి, స్మగ్లింగ్ ను నియంత్రించడానికి, తగిన పంటలు పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు కూడా తగిన శిక్షణ నిస్తున్నామన్నారు. నర్సరీల అభివృద్ధి నైపుణ్యాలను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలన్నారు. దాదాపు 22 రకాల మొక్కల ప్రాధాన్యతను ప్రయోగశాల పరిశోధనల ద్వారా గుర్తించి, క్యూఆర్ కోడ్‌తో సహా అందుబాటులోకి తెచ్చామన్నారు. తులసి ఆకుల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రోటీన్‌గా, శరీరకణాల అభివృద్ధికి, స్పృహ కోల్పోయిన వారికి ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. వడదెబ్బ నుంచి రక్షించే గుణాలు మొక్కజొన్న ఆకుల్లో కూడా ఉన్నాయన్నారు. అశ్వగంధ లాంటి ఔషధ మొక్కల పెంపు మార్కెటింగ్ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఈవో వివరించారు. మైండ్, మౌత్, లైఫ్ కలిస్తేనే మంచి ఆరోగ్యం అని ఆయన పేర్కొన్నారు. కల్తీ ఆహార నివారణకు, ఆరోగ్యకర సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. విషపురుగులు, ప్రమాదకర కీటకాల బారి నుంచి కాపాడేందుకు తగిన వైద్య చికిత్సలు అందించేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఫారెస్ట్ బీట్ అధికారులు తమ పరిధిలో తగిన అంచనా వేసి గడ్డి జాతులు, ఔషధ మొక్కలను సంరక్షించాలని ఆవుల చంద్రశేఖర్ సూచించారు. లండన్ మహానగరంలోని బ్రిటన్ పార్లమెంట్ హాల్‌లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి అంతర్జాతీయ అవార్డు అందుకున్న సీఈవో చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్, సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి విజయకుమార్, డిప్యూటీ డైరెక్టర్లు, నిపుణులు శాంతి స్వరూప్, హరగోపాల్, శ్రీనివాసరావు, శ్రీరాములు, ఏపీఎంఏపి బోర్డు ఉప సీఈవో ప్రదీప్, సాంకేతిక నిపుణుడు ప్రసాద్, రఘు, వంశీ, ప్రేమ్ కుమార్, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో
## ఆపరేషన్ సేఫ్ క్యాంపస్

అనంతపురం క్రైం ప్రతినిధి, సెప్టెంబర్ 3 అనంత సూర్య : విద్యాసంస్థల పరిసరాల్లో




అక్రమ వ్యాపారాలు, అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం మూడో పట్టణ పోలీసులు ఈగల్ సెల్ అధికారులు గురువారం 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన' పేరుతో విస్తృత తనిఖీలు చేపట్టారు. మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని?నగరంలోని 4వ రోడ్డు ప్రాంతంలో ఉన్న నేతాజీ హైస్కూల్, పీఆర్కే జూనియర్ కాలేజీ, సన్‌షైన్ హైస్కూల్ తదితర విద్యాసంస్థల చుట్టూ 500 మీటర్ల పరిధిలోని 6 కిరాణా దుకాణాలను పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని నిషేధిత వస్తువులు విక్రయిస్తున్న 4 దుకాణాల యజమానులకు జరిమానా విధించారు.?విద్యాసంస్థల పరిసరాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో అనంతపురం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది జిల్లా 'ఈగల్ సెల' ఎస్సై హనుమంతు. రిటర్న్ హెడ్ కానిస్టేబుల్ శివ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ లో విచారణలు వేగవంతంగా పూర్తి చేస్తాం

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, సెప్టెంబర్ 03 :( అనంత సూర్య): అమరావతి, వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) - 2026పై జిల్లా కలెక్టర్లు ఢ జిల్లా ఎన్నికల అధికారులతో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) వివేక్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా.. విచారణలకి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 1,22,601 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, రాబోయే 10 రోజుల్లో విచారణలను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి రోజు 12 వేల వరకు విచారణలు చేపడుతున్నామని తెలిపారు. పార్ట్ ఫర్ ఫైనల్ పబ్లికేషన్ కు సంబంధించి ఇప్పటివరకు దాదాపు 11 లక్షల దరఖాస్తులను పార్కింగ్ చేయగా, మిగిలిన 3 నుండి 4 లక్షల దరఖాస్తులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఫారమ్-6కు సంబంధించి 11,327 దరఖాస్తులు, ఫారమ్-7కు సంబంధించి 242 దరఖాస్తులు, ఫారమ్-8కు సంబంధించి 9,044 దరఖాస్తులను ప్రతిరోజు క్షేత్ర-స్థాయిలో పరిశీలిస్తూ వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. 48 గంటల కంటే ఎక్కువ సమయం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు ఏవీ లేకుండా 'జీరో పెండెన్సీ' లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. చీ+ఊ్రాలో పెండింగ్‌లో ఉన్న 15 ఫిర్యాదులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. అనంతపురం అర్బన్ మరియు తాడిపత్రి నియోజకవర్గాల్లో పెండెన్సీ ఎక్కువగా ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి రాబోయే 10 రోజుల్లో అన్ని ప్రక్రియలను పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు.

# నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై మంత్రివర్గ ఉపసంఘ సమావేశం

వెలగపూడి, సెప్టెంబర్ 03:( అనంత సూర్య) : అమరావతిలోని సచివాలయంలో రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల పరిస్థితి, ధరల నియంత్రణ చర్యలపై నిర్వహించిన మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు



మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో, రానున్న రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరలపై నిరంతర పర్యవేక్షణ, సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు నిత్యావసర వస-్తువులు అందుబాటు ధరల్లో నిరంతరంగా లభించేలా చర్యలు చేపట్టడం వంటి అంశాలపై సమావేశంలో కీలకంగా చర్చించారు.

# అదేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం

పాలకొల్లు, సెప్టెంబర్ 03:( అనంత సూర్య) : స్థానిక శ్రీ అదేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి (అటానమస్) కళాశాలలో వ్యాయామ మరియు ఎన్.సి.సి (చీజజ) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యం హాజర్రై, మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, కాలుష్య రహిత సమాజం కోసం విద్యార్థి దశ నుంచే పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దుర్గారావు మాట్లాడుతూ.. ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి కేడెట్లు, వ్యాయామ విభాగ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కళాశాల ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటారు.

# సెప్టెంబర్12 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ జయప్రదం చేయండి

అనంత లీగల్, సెప్టెంబర్ 03:( అనంత సూర్య): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు, అనంతపురము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జు.భీమారావు అధ్యక్షతన ఈరోజు అనగా 03-09-2026 వ తేదిన న్యాయ సేవ సదన్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ,అనంతపురము నందు సెప్టెంబర్ 12 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ గురుంచి అనంతపురం జిల్లా మరియు శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ ఉన్నత అధికారులతో సమిక్ష సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమాములో సెప్టెంబర్ 12 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ లో రాజి కాబడిన క్రిమినల్ కేసులు , ఎక్సైజు కేసులు కేసులు అధిక సంఖ్యలో కేసులు రాజి చేయవలెనని, దిర్గాకలికంగా పెండింగ్లో వున్నా రాజి కాబడిన క్రిమినల్ కేసులు సెప్టెంబర్ 12 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ నందు పరిశ్కరించుకోవాలని కోరారు. సెప్టెంబర్ 12 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ ను దిగ్విజయం చేయవలెనని జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జు.భీమారావు , అనంతపురం కోరారు. ఈ కార్యక్రమాములో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి సత్యవాణి మరియు అదనపు న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ మరియు జూనియర్ సివిల్ న్యాయముర్తులు , న్యాయ సేవ అదికార సంస్థ కార్యదర్శి చీ.రాజశేఖర్ గారు , శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ శైలజదేవి , ఉమ్మడి జిల్లా ల ఉన్నత పోలీస్ అధికారులు, ఎక్సైజ్ శాఖా ఉన్నత పోలీస్ అధికారులు, , సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గోన్నారు.

# గణేష్ ఉత్సవాల అనుమతులకు ఈ-పోర్టల్ సేవలు ప్రారంభం



అనంతపురం క్రైం ప్రతినిధి, సెప్టెంబర్ 3 అనంత సూర్య : వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ సురక్షితంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. గణేష్ మంటపాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను సులభంగా పొందేందుకు గణేష్ ఉత్సవ్ సింగిల్ విండో పోర్టల్ ద్వారా అనుమతులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. గతంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు అనుమతుల కోసం వేర్వేరు ప్రభుత్వ శాఖల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఆ ఇబ్బందులు లేకుండా పోలీస్, అగ్నిమాపక, మున్సిపల్/గ్రామ పంచాయతీ, విద్యుత్, రెవెన్యూ శాఖల ప్రక్రియ మొత్తాన్ని ఈ ఒక్క డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. ప్రధాన మార్గదర్శకాలు, దరఖాస్తు విధానం, సింగిల్ విండో పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం, స్థల పరిశీలన, నిరభ్యంతర పత్రం (ఎంఓసి) పొందడం పూర్తి ఉచితం. దీనికి ఎలాంటి రుసుం కానీ, చలానాలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు వెబ్‌సైట్ సందర్శించి న్యూ అప్లికేషన్‌పై క్లిక్ చేయాలి. దరఖాస్తుదారుడి మొబైల్ నంబర్, ఓటిపి ధ్రువీకరణ అనంతరం, కమిటీ సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేసే స్థలం, విగ్రహం ఎత్తు, ఉత్సవ రోజులు, నిమజ్జనం రూట్ వివరాలను నమోదు చేయాలి. స్థల పరిశీలన క్యూఆర్ కోడ్ ఎనఓసి, ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో కూడిన మల్టీ-డిపార్ట్‌మెంటల్ బృందం మండపం ప్రతిష్ఠించే ప్రదేశాన్ని సందర్శించి భద్రతా ప్రమాణాలను తనిఖీ చేస్తుంది. నిబంధనల ప్రకారం ఏర్పాట్లు ఉన్నట్లయితే, ఆమోదం తెలిపి క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ ఎనఓసిని మంజూరు చేస్తారు. ఆమోదం పొందిన ఎనఓసి, క్యూ ఆర్ కోడ్‌లను డౌన్‌లోడ్ చేసుకుని, ప్రింట్ తీసి లామినేషన్ చేయించి మండపంలో స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి. మంటపాలు రహదారులపై రాకపోకలకు, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఏర్పాటు చేయాలి. మంటపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు, తగిన అగ్నిమాపక భద్రతా పరికరాలు (ఇసుక బకెట్లు, నీటి డ్రమ్ములు) అందుబాటులో ఉంచాలి. పర్యావరణహిత మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి. నిమజ్జనం, ఊరేగింపు సమయాల్లో పబ్లిక్ సౌండ్ సిస్టమ్స్ పరిమితికి లోబడి వినియోగించాలి. శబ్ద కాలుష్యం కలిగించేలా డిజేలకు అనుమతి లేదు. సార్వజనిక ప్రదేశాల్లో మంటపాలు ఏర్పాటు చేసే కమిటీలన్నీ తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఎనఓసి పొందాలని, ముందస్తు అనుమతి లేకుండా ఏర్పాటు చేసే మంటపాలపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సమస్యలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైతే డయల్ 100/112 లేదా సమీప పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

# ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న సాకే ధీరజ్



అనంతపురం, సెప్టెంబర్ 2 అనంత సూర్య : అనంతపురం నగరానికి చెందిన రెండున్నర ఏళ్ల చిన్నారి ధీరజ్ సాకే అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించి జిల్లా ఖ్యాతిని చాటాడు. ప్రఖ్యాత అంతర్జాతీయ రికార్డు సంస్థ 'ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నిర్వహించిన ప్రతిభా విభాగంలో ధీరజ్ సాధించిన అద్భుతమైన స్కేటింగ్ ఫీట్‌కు గుర్తింపుగా 'సూపర్ టాలెంటెడ్ కిడ', 'వన్ ఇన్ ఏ మిలియన' బిరుదులతో కూడిన అధికారిక రికార్డు పురస్కారం లభించింది. అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను గురువారం ధీరజ్ తన తల్లిదండ్రులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్నారి ప్రతిభను స్వయంగా అభినందించిన కలెక్టర్.. ధీరజ్‌కు మెడల్ తొడిగి, అధికారిక సర్టిఫికేట్‌ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఇంత చిన్న వయసులోనే కఠినమైన రోడ్ స్కేటింగ్‌లో రికార్డు సాధించడం గర్వకారణమని కలెక్టర్ ప్రశంసించారు. రికార్డు వివరాలు : కేవలం 2 సంవత్సరాల 8 నెలల వయసు కలిగిన మాస్టర్ సాకే ధీరజ్, క్వాడ్ స్కేట్స్ సహాయంతో రోడ్డుపై నిరంతరాయంగా 1,152 మీటర్ల దూరాన్ని కేవలం 11 నిమిషాల 50 సెకన్లలో పూర్తి చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. చిన్నారి చూపిన అసాధారణమైన శారీరక దృఢత్వం, ఏకాగ్రత మరియు వేగాన్ని గుర్తించిన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కమిటీ ధీరజ్ పేరును అధికారిక రికార్డుల జాబితాలో నమోదు చేసి ఈ అవార్డును ప్రదానం చేసింది. భవిష్యత్తులో ధీరజ్ మరింతగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ అవార్డు రావడానికి ప్రోత్సహించిన ఆశ్రా రోలర్ స్కేటింగ్ అకాడమీ కోచ్ అంజి, కుటుంబ సభ్యులను కలెక్టర్ అభినందించారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల పెన్‌డౌన్‌కు ఏపీపి ఎంఎల్‌టి అసోసియేషన్ సంఘీభావం

అనంతపురం, సెప్టెంబర్ 3 అనంత సూర్య : మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన పెన్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా అనంతపురంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో మానవహారం కార్యక్రమం నిర్వహించారు. కాంట్రాక్ట్ జేఏసీ చైర్మన్ దిన్నె శరత్ బాబు, కో-చైర్మన్ వెంకటనారాయణ, కన్వీనర్ లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్స్ (ఏపి ఎంఎల్‌టి) అసోసియేషన్ మద్దతు ప్రకటించారు. కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని వివిధ పిహెచ్సి, యుపిహెచ్‌సిల, జిజిహెచ్, ఎసఎస్‌హెచ్ ల్యాబ్ టెక్నిషియన్స్, జిజిహెచ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్టాఫ్ నర్సులు ఫార్మాసిస్ట్‌లు, ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఏపీ ఎంఎల్‌టీ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అందిస్తున్న సేవలు అత్యంత కీలకమైనవని, వారి సమస్యల




పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న కార్యక్రమాలకు ఏపి ఎం.ఎల్.టి అసోసియేషన్ సంపూర్ణ సంఘీభావం, మద్దతు ఉంటుందని ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎంఎల్‌టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జప్రూళ్ల, జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ శర్మ, రామ్మోహన్, కార్యవర్గ సభ్యులు మధు, ఎన్.హెచ్.ఎం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఏపి.జి.సి.ఎన్.ఎ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంతి, అనంతపురం జిల్లా మెడికల్, కాంట్రాక్టు జేఏసీ ఆర్గనైసింగ్ సెక్రటరీ హేమలత, శివకృష్ణ, వన్నూరు వలి, వైస్ ప్రెసిడెంట్ ఉపేంద్ర, రాజగోపాల్, మహబూబ్ బాషా, శివ రాజ్, మహేష్, జ్యోతి, నాగలక్ష్మి, సులోచన, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ ఉద్యోగులు, ఇతర జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405